**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | బుధవారం 24 జులై 2024 | పేజీలు : 4 వెల : రూ.2



## ఆరోగ్యశ్రీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం..



**మన వార్త** ప్రస్తుత సమాజంలో ఇటీవల మనిషి ఆరోగ్య పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో అర్థం కాని పరిస్థితి. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ నడుస్తుంది.. వివిధ రోగాలు వస్తుంటాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు మేలు చేసే పథకాలు అమలు చేస్తుంది.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీ నెరవేర్చుందుకు కృషి చేస్తుంది. ఇప్పటికే మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల బీమా సౌకర్యం కల్పించారు. తాజాగా తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పారు. వివరాల్లోకి వెళితే..రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణలో ఆరోగ్య శ్రీ చికిత్సలకు సంబంధించిన రాష్ట్ర సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆరోగ్య శ్రీ చికిత్సల ధరలను సవరించింది. 1,375 ప్యాకేజీల ధరలను సవరిస్తూ తాజాగా సర్కార్ జీవో 30 ని జారీ చేసింది. మిగిలిన 297 ప్యాకేజీ ధరల్లో ఎలాంటి మార్పులు చేయడం లేదని ఆ జీవోలో పేర్కొన్నారు. ఇటీవల ఆరోగ్య శ్రీలో కొత్తగా 163 చికిత్సలను చేర్చుతూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఆరోగ్యశ్రీ లో కొత్తగా తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ.438 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు.ఆరోగ్య శ్రీ పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీకి సంబంధించిన అదనపు ఖర్చు ర.600 కోట్లు పెరిగిన విషయాన్ని వివరించారు. ఆరోగ్య శ్రీ ట్రస్టు దాదాపు 6 లక్షల మందికి బాసటగా నిలిచిందన్నారు. కొత్త ప్రొసీజర్లతో మరో లక్షన్నర కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోబోతుందని మంత్రి దామోదర నర్సింహా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 79 లక్షల కుటుంబాలను ఆరోగ్య పరంగా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.

## మహిళలకు సురక్షితమైన ఆరోగ్యరక్షణ వ్యవస్థను సృష్టించాల్సిన ప్రాధాన్యత ప్రతి ఒక్కరిది







### -సర్వైకల్ టీకాను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలి..

**మన వార్త** ఇటీవల రాజ్యసభలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మాజీ చైర్‌పర్సన్ సుధామూర్తి ఓ ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమెను రాజ్యసభకు నామినేట్ చేశారు.మహిళలను పట్టిపీడిస్తున్న ఆరోగ్య సమస్యల్లో ప్రధానమైన గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ గురించి సుధామూర్తి ప్రభుత్వాల విధానాలు ఎలా ఉండాలో పెద్దల సభ వేదికగా అమూల్యమైన సూచనలు చేశారు.రాజ్యసభలో నా మొదటి ప్రసంగం సందర్భంగా నా హృదయానికి దగ్గరగా ఉండే అంశం గురించి ప్రస్తావించాలని అనుకుంటున్నాను. డాక్టర్ల కుటుంబం నుంచి వచ్చిన నేను, మహిళల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, అయితే అది నిర్లక్ష్యానికి గురయిందని గ్రహించాను.ఈ అంశాలే మహిళలకు సురక్షితమైన ఆరోగ్యరక్షణ వ్యవస్థను సృష్టించాల్సిన ప్రాధాన్యత గురించి నాకు నేర్పించాయి.ప్రస్తుతం భారతదేశపు మహిళల్లో క్యాన్సర్ మరణాలకు కారణమవుతున్న వాటిలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రెండోది. కాబట్టి, మహిళలకు చిన్నతనంలోనే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ టీకాను అందుబాటులో ఉంచడం అనేది ఈ విషయంలో మార్పుదిశగా వేసే తొలి అడుగుగా భావించాలి.ఈ వ్యాధి ప్రబలంగా ఉండటానికి ప్రధానంగా%ొ% అవగాహన లేకపోవడం, వ్యాధి నిర్ధారణ పరీక్షల అందుబాటు తక్కువగా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యరక్షణ మౌలికవసతులు తగినన్ని లేకపోవడం లాంటివి కారకాలుగా నిలుస్తాయి. అయితే, దీనికి ప్రాథమిక ముప్పు కారకం మాత్రం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్ఫెక్షన్.కాగా, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా జాగ్రత్త వహించే ప్రివెంటివ్ కేర్ విషయంలో సామాజిక ఆర్థిక అంతరాలు, సాంస్కృతిక అవరోధాలు ముప్పును మరింత పెంచుతున్నాయి. కాబట్టి, సర్వైకల్ క్యాన్సర్‌పై పోరాటంలో ప్రభుత్వం స్వయంగా టీకా కార్యక్రమం చేపట్టాలి.తొమ్మిది నుంచి పద్నాలుగేండ్ల వయసు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే టీకాలు ఇస్తున్నారు. కాబట్టి మన బాలికలకు ప్రయోజనం కలిగించే ఈ టీకాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చికిత్స కంటే వ్యాధి రాకుండా నివారించడం మంచిది కదా! కొవిడ్-19 సమయంలో ప్రభుత్వం టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. 9 నుంచి 14 ఏండ్ల అమ్మాయిలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ టీకా కార్యక్రమం కూడా ప్రభుత్వమే చేపడితే బాగుంటుంది.గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ టీకాలు బాగా పనిచేస్తున్నాయి. పైగా ఇవంత ఖరీదైనవి కూడా కాదు. ఇప్పుడు 1,400 రూపాయలు ఉన్న టీకా ఖరీదును 700 నుంచి 800 రూపాయలకు తగ్గించగలగాలి. ఈ దిశగా ప్రభుత్వం టీకా తయారీదారులతో మాట్లాడి ఒప్పించాలి. ఇది మన బాలికల భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

### కేరళలో నిఫా వైరస్ కి 14 ఏళ్ల పిల్లోడు మృతి..

## కాంటాక్ట్ లిస్టులో 350 మంది




**మన వార్త** కరళలో నిఫా వైరస్ కి 14 ఏళ్ల పిల్లోడు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆ కుర్రాడితో కాంటాక్టులోకి వచ్చి రిస్క్‌లో ఉన్న వారి జాబితాను తయారు చేస్తున్నారు.ఆ లిస్టులో 350 మంది ఉన్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జి తెలిపారు. దాంట్లో 101 మంది హై రిస్క్ కేటగిరీలో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. 13 మంది టెస్ట్ రిజల్ట్స్ కోసం ఎదురుచూస్తున్నట్లు కేరళ ఆరోగ్య శాఖ తెలిపింది. కోజికోడ్‌లోని వైరాలజీ ల్యాబ్‌కు వాళ్ల శాంపిళ్లను పంపారు. ల్యాబ్‌కు శ్యాంపిళ్లు పంపినవారిలో.. ఆరుగురికి నిఫా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. మృతిచెందిన పిల్లోడి పేరెంట్స్ మాత్రం ఎటువంటి లక్షణాలులేవు. అయినా వాళ్ల శ్యాంపిళ్లను మరోసారి టెస్టింగ్‌కు పంపినట్లు మంత్రి చెప్పారు. పాలక్కాడ్, తిరునవంతపురం నుంచి కాంటాక్టులో వచ్చినవారు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు. మరణించిన పిల్లవాడు పాండిక్కడ పంచాయతీలో ఉన్న ఓ ప్రాపర్టీ నుంచి ఫలాన్ని తిన్నట్లు అతని మిత్రులు తెలిపారు.ఆ ప్రాంతంలో గబ్బిలాలు ఉన్నట్లు గుర్తించారు. మలప్పురంకు చెందిన 14 ఏళ్ల పిల్లోడు .. నిఫా ఇన్‌ఫెక్షన్‌తో ఆదివారం ప్రాణాలు కోల్పోయాడు. కుర్రాడి మిత్రులకు ఆన్‌లైన్‌లో క్లాసులు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు.

## లోన్ యాప్ తో మరో యువతి బలి



**మన వార్త** సెల్ ఫోన్ లో ఓ లోన్ యాప్ వివాహితను బలితీసుకుంది. చిన్నారులకు తల్లిని లేకుండా చేసింది. పచ్చని కుటుంబంలో తీవ్ర విషాదం మిగిల్చింది.మంటాడకు చెందిన పేటేటి స్రవంతి(28)కి సెల్ ఫోన్ లో రూ.5 లక్షలు రుణం ఇస్తామని ఒక సందేశం వచ్చింది. కష్టకాలంలో కుటుంబానికి ఉపయోగపడతాయన్న ఉద్దేశంతో ఆ నంబరును సంప్రదించింది. రూ.5 లక్షలు రుణం ఇచ్చేందుకు తొలుత రూ.20 వేలు, తరువాత రూ.60 వేలు, వరుసగా రూ.80 వేలు చెల్లించమంటే అప్పు తెచ్చి ఓ లక్ష చెల్లించింది తర్వాత మరో రూ.1.20 లక్షలు చెల్లిస్తే మొత్తం రుణం ఇచ్చేస్తామంటూ మరో సందేశం రావడంతో తాను ఇక కట్టలేనని, మోసపోయానని గ్రహించింది. ఈ విషయాన్ని భర్తకు చెప్పుకోలేకపోయింది.తాను తప్పు చేశాననే బాధతో శ్రీకాంత్ను ఉద్దేశించి సెల్ఫీ వీడియో తీసి అందులో జరిగిన విషయాన్ని పుట్టెడు దుఃఖంతో వివరించింది. 'బావా.. తప్పుచేశాను. మన కుటుంబం కోసమే ఈ పనిచేశాను.నీకు ముఖం చూపించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ' సెల్ఫీ తీసుకొని ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. అది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ఉయ్యూరు ఆస్పత్రికి.. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. సోమవారం మధ్యాహ్నం అక్కడ ఆమె మృతి చెందింది.తన మరణానికి కారణం అంతా వివరిస్తూ చరవాణిలో ఆమె పెట్టిన సెల్ఫీ బయటకు వచ్చింది. స్రవంతికి 6, 4 సంవత్సరాల కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆమె పుట్టిల్లు ఇదే మండలం కృష్ణాపురం కాగా.. ఆమె మేనత్త కొడుకు శ్రీకాంత్తో వివాహమైంది. అతడు తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

### బడ్జెట్లో ఏయే వస్తువులు ధరలు పెరిగాయి, ఏయే వస్తువుల ధరలు తగ్గయో




**మన వార్త** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఏడోసారి ఆమె వరుసగా బడ్జెట్‌ను చదివారు.బడ్జెట్ తర్వాత ఏయే వస్తువులు ధరలు పెరిగాయి, ఏయే వస్తువుల ధరలు తగ్గయో తెలుసుకుందాం. బడ్జెట్ ప్రభావం వల్ల ధరలు తగ్గిన వాటిల్లో మూడు రకాల క్యాన్సర్ మందులు, మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, దిగుమతి చేసిన బంగారం, దిగుమతి చేసిన వెండి ఉన్నాయి. లెదర్ గూడ్స్ , సీఫుడ్, ఎక్స్ రే ట్యూబ్‌లు, రొయ్యలు, ఫిష్ ఫీడ్, ఉక్కు, రాగి, సోలార్ సెల్స్-ప్యానళ్ల తయారీకి అవసరమైన వస్తువులు, 25 రకాల క్రిటికల్ మినరల్స్, బ్రూడ్‌స్టాక్, పాలీచేటి వార్మ్స్, ష్రింప్, ఫిష్ ఫీడ్, మిథైలిన్ డైఫినైల్ డిస్సోసియనేట్(ఎండీఐ) ఉన్నాయి. ఇక ధరలు పెరిగిన వస్తువుల్లో ప్లాస్టిక్ ఐటమ్‌లు, పవీసీ ఫ్లెక్స్ బ్యానర్లు, సోలార్ గ్లాస్, టిన్డ్ కాపర్ ఇంటర్‌కనెక్ట్, అమ్మోనియం నైట్రేట్ ఉన్నాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పచ్చి పసుపు, పసుపు పొడి వీటిల్లో ఏది ఆరోగ్యానికి మంచిది..?



**మన వార్త** మనం తినే ఆహారంలో అనేక మసాలా దినుసులను ఉపయోగిస్తాము. ఇవి ఆహార రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పసుపు కూడా ఈ సుగంధ ద్రవ్యాలలో ఒకటి. దీనిని ఆహారం రంగు, రుచిని మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. సాధారణంగా పసుపును పొడి రూపంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. పసుపు పొడి లేకుండా ఏ వంటకాన్ని తయారు చేయలేరు. భారతీయ వంటలలో ఖచ్చితంగా పసుపు పొడిని వాడుతారు. పసుపు పొడి ఆహారం రుచిని మెరుగుపరచడమే కాకుండా.. దీనిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. దీనిని శతాబ్దాలుగా ఆయుర్వేదంలో కూడా ఉపయోగించబడుతోంది. అయితే.. పసుపు పొడి కాకుండా, చాలా మంది తమ ఆహారంలో పచ్చి పసుపును కూడా వాడుతుంటారు. పసుపు పొడి కంటే పచ్చి పసుపు చాలా రకాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి పసుపులో అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన నూనెలతో కూడిన అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. పచ్చి పసుపులో వాసన, రుచి కారణంగా ఆహార రుచిని పెంచుతుంది. దీనిలో ఉండే సహజ నూనె వంటల రుచిని పెంపొందించే రుచిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పచ్చి పసుపు కంటే పసుపు పొడి తక్కువ రుచి.. వాసన కలిగి ఉంటుంది. కర్కుమిన్ కంటెంట్ సాధారణంగా పచ్చి పసుపులో అధిక పరిమాణంలో ఉంటుంది. ఇందులో ఉండే క్రియాశీల సమ్మేళనాలు దాని శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు బాధ్యత వహిస్తాయి. పచ్చి పసుపును పొడిగా మార్చే ప్రక్రియలో దానిలోని కర్కుమిన్ స్థాయి తగ్గవచ్చు. పచ్చి పసుపు శరీరంలో మంటను తగ్గించడమే కాకుండా, ఇమ్యూనిటీని పెంచుతుంది. జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. చర్మానికి సహజ కాంతిని పెంచుతుంది.

## బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి



**జహీరాబాద్, జులై 23(మన వార్త ప్రతినిధి):** కామారెడ్డి ఎన్నికల సభలో ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి బీసీ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని న్యాల్కల్ మండల బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 23 నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గొల్ల కురుమలకు 100 రోజుల్లో రెండవ దశ గొర్రెల పంపిణీకి, రెండులక్షల రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో వేస్తామన్నారని, బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్ట బద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి 20 వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ, బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు, ఉన్నత విద్య కోసం వడ్డీ, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయాలని, బిసి లకు ఇచ్చిన హామీల పై నిర్లక్ష్యం వహిస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## వేములవాడ అర్బన్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**వేములవాడ, జూలై 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ అర్బన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 26,27,28 రోజులలో తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్లను వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగులు ప్రశాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అధ్యక్షులు రాగుల ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ల కోసం రాష్ట్ర అసోసియేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఈ ఫోటో ట్రేడ్ ఎక్స్ పోలో మన ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యగలరనీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జింక శ్రీధర్, అనిల్, నరేష్, శ్రీను, పరశురాం, సునీల్, నరేష్, సుమన్, రాము, సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

## సుద్దాల గ్రామం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణి



**వేములవాడ, జూలై 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** సుద్దాల గ్రామం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం ,రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణి దొబ్బల రత్నవ్వ 25000/- మరియు అలకుంట్ల స్వామి 60000/- ఇందులో పాలుగోన్నావారు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాజీ ఎంపీపీ కచ్చా కాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ,నిరటి సంజీవ్ మాజీ సర్పంచ్ కచ్చా కాయల బాల రాజు మండల ఉపాధ్యక్షులు ,పల్లి బుచ్చి రాములు కాంగ్రెస్ నాయకులు బాధవేణి కనకసిద్ది రాములు బుర్ర రమేష్ వంగళ శ్రీనివాస్ నిరటి రవి కాదాసు సుధాకర్ దేవయ్య సురేష్ రమేష్ స్వామి సుంకరి పర్శరాములు లక్ష్మణ్ ఎర్రవెల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నమలిగుండు పల్లె లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..



**వేములవాడ, జూలై 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ నమిలిగుండు పల్లె గ్రామంలో సీఎం సహాయనిధి నుండి గడిపెల్లి మనిషా కు వచ్చిన చెక్కును అందజేయడం జరిగింది, రూలర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సహాయం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగు వెంకటేష్ నమలిగుండుపల్లి మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కల్లపల్లి తిరుపతి కిసాన్ సెల్ అధ్యక్షులు వల్లంపట్ల కనకయ్య సజ్జన్ సాగర్, మహేష్, ఇన్నారం సాగర్, తిరుపతి పాల్గొన్నారు.

## గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో కదిరే కృష్ణ పై పిర్యాదు



**-కదిరే కృష్ణ చిత్ర పటం దహనం**

**గజ్వేల్ జులై 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కదిరే కృష్ణ మీద చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన హైందవ సంఘాల ఐక్యవేదిక, హిందూ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద కదిరే కృష్ణ చిత్రపటం దహనం చేసిన అనంతరం గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చైర్మన్ బుక్క రమేష్, పురోహితులు నంద బాల శర్మ, శేషం శ్రీనివాస చార్యులు మాట్లాడుతూ హిందూ దేవతల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కదిరే కృష్ణను వెంటనే అరెస్టు చేయాలని కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కదిరే కృష్ణను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు అలాగే హిందువుల జోలికి, హిందూ దేవతల జోలికి ఎవరైనా వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైందవ సోదరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ బద్ది పోచమ్మ తల్లికి బోనాలు



**వేములవాడ జులై 23 (మన వార్త ప్రతినిధి నీలం శ్రీనివాన్)** వేములవాడ పట్టణ శాఖ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సాగరం రాజు ప్రధాన కార్యదర్శి జనగామ మల్లికార్జున్ గౌరవ అధ్యక్షులు సాగరం దేవదాస్ సహాయ కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జనగామ వెంకటేష్ సాగరం బాబు నడిగట్టు కృష్ణ సాగరం రాకేష్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వేములవాడ, జూలై 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ పట్టణానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు సీఎం, రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి స్వయంగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అందక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల ప్రత్యేక చొరవతో సీఎం ఆర్.ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని, ఆదేశాల మేరకు నేరుగా లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి చెక్కులు అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చెక్కుల మంజూరికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు పట్టణ కాంగ్రెస్ పార్టీ తో పాటు లబ్ధిదారుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాల తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, తుమ్ మధు, వంగల శ్రీనివాస్,ముప్పిడి శ్రీధర్, వస్తాదు కృష్ణ,ముప్పిడి శ్రీనివాస్,నాగుల విష్ణు, సుగూరి లక్ష్మి,తోట రాజు, కొండ శేఖర్, దుర్గం పరశురాం గౌడ్, బైరి సతీష్ ,దాడి మల్లేశం,వినయ్,నాగుల విష్ణు, అక్కనపెల్లి నరేష్ ,తోటలహరి,నాగుల మహేష్,అక్కి దినేష్, పోతుగంటి వెంకన్న, తౌటు సాయి బొడ్డు దేవయ్య,తిరుపతి తదితరులు ఉన్నారు.

## కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలి



**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్...**

**కరీంనగర్, జూలై 23( మన వార్త ప్రతినిధి):** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు 2024- 2025 ఆర్థిక సంవత్సరం సంబంధించి ప్రవేశపెట్టే బడ్జెట్ లో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణకు, ప్రభుత్వ విద్య బలోపేతం చేసే విధంగా నిధుల కేటాయింపులు జరగాలని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా విద్యకు సరైన నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ బడ్జెట్ లోనైనా విద్యకు అధికంగా నిధులు కేటాయించాలని, తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐఐఐటీ,ఐఐఎం లాంటి అనేక విద్యాసంస్థలు తెలంగాణ లో ఏర్పాటు చేయాలని విభజన చట్టం లో ఉన్న ఇప్పటికీ ఏర్పాటు చేయలేదని ఈ బడ్జెట్లో విభజన చట్టంలో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకి కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే మొదటి బడ్జెట్లో విద్యకు 30 శాతం కేటాయించాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉంది కాబట్టి సిఎం రేవంత్ రెడ్డి బడ్జెట్ లో విద్యకు అధిక ప్రాధాన్యాత ఇచ్చి రాష్ట్రంలోని యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచే విధంగా, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసే విధంగా నిధుల కేటాయింపు జరగాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్ వాడి కేంద్రాల్లో మూడవ తరగతి వరకు విద్యను అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని ఈ నిర్ణయం వల్ల బీజేపీ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రాష్ట్రంలో అమలు చేసినట్లు అవుతుందని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కేజీ విద్య లేకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా నర్సరీ ఎల్కేజీ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలలో చేరుతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో కేజీ విద్య ప్రారంభించాల్సింది పోయి అంగన్ వాడి కేంద్రాల్లోనే మూడవ తరగతి వరకు విద్య చదువుకొని తర్వాత ప్రభుత్వ పాఠశాలలోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా లోపాల పుట్ట అని, ఈ జాతీయ విద్యా విధానాన్ని ఇండియా కూటమి వ్యతిరేకించిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

## లింగంపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తాజా మాజీ సర్పంచ్ ..



**వేములవాడ, జూలై 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ లింగంపల్లి గ్రామంలో మంగళవారం సీఎం సహాయ నిధి నుండి గ్రామానికి చెందిన ఆకుల శారద, లింగంపల్లి రాజులకు మంజూరు అయ్యిన చెక్ లను తాజా మాజీ సర్పంచ్ లింగంపల్లి కవిత తిరుపతి రెడ్డి చేతుల మీదుగా అందించారు. వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సహాయం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు శంకర్, బూత్ అధ్యక్షులు కస్ప రవీందర్, మాజీ సర్పంచులు ఎల్లారెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పుల్లూరి రమేష్ లచ్చయ్య మల్లారెడ్డి శంకరయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నూతన మండల కమిటీ ఎన్నిక




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,జూలై 23( మనవార్త ప్రతినిధి)** అశ్వాపురం మండలం ఓం శక్తి ఫంక్షన్ హాల్లో జరిగిన ఏఐటియుసి 13వ మండల మహాసభల్లో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులు గా జక్కుల రామచందర్ రావు,మండల అధ్యక్షులు గా రాయపూడి రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లెం మోహన్,ఉపాధ్యక్షులుగా సర్వ కృష్ణ, ధరవత్ రాంబాబు, లంకెల లింగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఏడేళ్ల శీను ఉప ప్రధాన కార్యదర్శిగా మౌలాపురం సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శిలుగా కోరెం శ్రీలత సాదం యాదగిరి రెడ్డి మోత్కూరు నవీన్ కే ఇందిరా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బాగోతం సతీష్ గంట క్రాంతి కిరణ్ రెడ్డి తెల్లం మంగతాయారు ప్రచార కార్యదర్శులుగా ముద్దు శెట్టి నరసింహారావు మోత్కూరి బాబురావు తో పాటు మరో 30 మంది ని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## ఘట్కేసర్ ప్రభుత్వ భూమిలో యదేచ్చగా మట్టి తవ్వకాలు



**- ప్రభుత్వ భూమిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా...**

**- కాసులు కురిపిస్తున్న మట్టి దందా...**

**- పట్టించుకోని రెవెన్యూ అధికారులు...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 24, (మనవార్త)** ఘట్కేసర్ మండల ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా అక్రమార్కులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై యదేచ్చగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రికి రాత్రే సర్కారు భూముల్లో తవ్వకాలు చేపట్టి మట్టిని వెయ్యిల రూపాయలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి కొడుతున్న కూడా అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంపై అధికారులకు ముడుపులు బాగానే అందుతున్నాయనే అనుమానం గట్టిగానే వ్యక్తం చేస్తున్న స్థానికులు. ఘట్కేసర్ మండలంలోని అవుషాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 96 లోని ప్రభుత్వ భూమి దాదాపు 5 ఎకరాల్లో మట్టి తవ్వకాలు మొదలుపెట్టారు. ఇక్కడ తవ్విన మట్టిని, మొరాన్ని ప్రైవేటు వెంచర్లకు, నగరానికి తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఇంతకుముందే ఈ ప్రభుత్వ భూమిలో ఒక బడా రియల్ ఎస్టేట్ సంస్థ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేపట్టింది. అయితే రెవెన్యూ యంత్రాంగం మాత్రం ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ భూమి సూచిక బోర్డును కూడా లెక్క చేయకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి ఆ ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు పావులు కదుపుతున్నారు. అలాగే కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 368,369 లోని ప్రభుత్వ భూమిలో జోరుగా మట్టి తవ్వకాలు చేపట్టి మట్టిని తరలిస్తున్నారు. సెలవు రోజుల్లో ఎక్కువగా మట్టి తవ్వకాలు చేపట్టి టిప్పర్లతో మట్టిని నగరానికి తరలిస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూముల్లో నుంచి ప్రైవేటు వెంచర్ల కోసం దారులు వేసుకుంటున్నా కూడా అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా జరిగే మట్టి తవ్వకాలను నిలిపివేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల బదిలీ లు ఆపండి అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు..



**వేములవాడ, జూలై 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు నేతృత్వంలో మంగళవారం రోజు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాంచందు నాయక్ , బీర్ల ఐలయ్య ను కలసి రాజన్న కండువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఆలయ ఉద్యోగుల బదిలీ చేయొద్దని ప్రభుత్వం ఆలయ ఉద్యోగుల బదిలీ విషయం లో పునర్ ఆలోచించాలని కోరారు.వీరి వెంట రాజన్న ఆలయ ఉద్యోగులు పర్యవేక్షకులు నటరాజు, నాగుల మహేష్,గుండి నరసింహ మూర్తి ,సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ,సురేష్,గడ్డం రాజేందర్,నక్క తిరుపతి ఉన్నారు.

## ఐ ఎ ఎస్ స్మిత సబర్వాల్ క్షమాపణ చెప్పాలి..




**జమ్మికుంట, జూలై 23( మన వార్త ప్రతినిధి):** ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణంలో మండల వికలాంగుల సంక్షేమ సంఘం మంగళవారం డిమాండ్ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ చేసిన అనుచిత వాక్యాలు దివ్యాంగులకు రిజర్వేషన్ అవసరమా వాళ్లని మనం పైలెట్ గా మరియు సర్జన్ గా అంగీకరిస్తామా అని దివ్యాంగుల పట్ల వివక్ష పూరిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ స్మిత సబర్వాల్ ను దివ్యాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం భారత ప్రభుత్వం ఆమెపై కఠిన చర్యలు తీసుకురావాలని, సమాజంలోని దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఇదే విధంగా దివ్యాంగులపై ఇతరులు సూటిపోటు మాటలు,కించపరిచే మాటలు మాట్లాడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నేరుపాటి రవి, ప్రధాన కార్యదర్శి శనిగరపు రమేష్,కోశాధికారి ముత్యాల రంగయ్య,సహాయ కార్యదర్శి పొన్నాల రాజయ్య, కార్యవర్గ సభ్యులు బండి రవి, వనపర్తి సాంబయ్య, కూచినపల్లి రాజభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలనీ వినతి




**జహీరాబాద్, జులై23(మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి నెల సమయానికి ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ పెండింగులో జీతాలు ఇవ్వకపోవడంతో అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్యలను పరిష్కరించి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. స్పందించిన సూపరింటెండెంట్ శ్రీధర్ తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడి వేతనాలు వచ్చే రకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి ఎలీషా, నాయకులు సుమలత, పవన్, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఘనగా కాళికా హనుమాన్ మందిర్ ఆషాడ బోనాలు



**సదాశివపేట జూలై 23 మన వార్త** సదాశివపేట పట్టణంలో ఆషాడ మాస బోనాలు స్థానిక కాళికా హనుమాన్ మందిరం నుండి బయలు దేరి గాంధీ చౌక్ మీదుగా పోతురాజు విన్యాసాలతో నృత్యాలు చేస్తూ డప్పు చప్పులతో అమ్మవారి గుడిలో బోనాలు సమర్పించడం జరిగింది ఈ కార్యాక్రంలో కౌన్సిలర్ ఆకుల శివకుమార్ మహిళలు. ఆలయ పూజారి మల్లికార్జున్, అనంత కిషన్,అశోక్ సాగర్ , బక్కప్ప సాగర్ , శ్రీనివాస్ సాగర్, కళ్లెం సంగమేశ్వర్ రెడ్డి, రమేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే దేశ ప్రగతికి మూల స్తంభాలు సిఐ శ్రీధర్ రెడ్డి



**మంచిర్యాల్ జూలై 23 (మన వార్త ప్రతినిధి)** విద్యార్థులే దేశ ప్రగతికి మూల స్తంభాలు అని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు మంగళవారం పట్టణంలోని అంగడి బజార్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ వచ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోవిద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పెన్సిళ్లు ఇతర విద్యాసామాగ్రి పంపిణీ కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను చక్కగా నేర్చుకొని మంచి ఫలితాలు సాధిస్తూ పాఠశాల పేరు నిలబెట్టాలన్నారు అంతే కాకుండా తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం నమ్ము చేయవద్దని చెప్పారు. విద్యతోనే విషయ పరిజ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య బోధన అందిస్తున్నారని తెలిపారు. ఇష్టపడి చదివితే ఉన్న స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సభ్యులు సీఐ శశిధర్ రెడ్డి ఎస్సై రాజశేఖర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చంద్రకాంత్. రాచర్ల గణేష్ శ్రీకాంత్. వెంకటేష్. సదానందం కిషోర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా యాదయ్య నియామకం.



**జమ్మికుంట, జూలై 23( మన వార్త ప్రతినిధి ):** మార్షల్ ఆర్ట్స్ లో 41 సంవత్సరాల అనుభవం ఉన్న జమ్మికుంటకు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ కోహిషి సుంకరి యాదయ్యను తెలంగాణ రాష్ట్ర టైక్వాండో జయంత్ రెడ్డి ఇంటర్నేషనల్ టైక్వాండో హెడ్ క్వార్టర్స్ కొరియా అనుబంధంగా ఉన్న అకాడమీ అధ్యక్షుడిగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ జయంత్ రెడ్డి ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ అధ్యక్షులు జయంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాస్టర్ సుంకరి యాదయ్య తెలంగాణ అన్ని జిల్లాల్లో టైక్వాండో ఇన్స్ట్రక్టర్లను నియమించేందుకు అర్హత పొందారని ఆయన తెలిపారు. మార్షల్ ఆర్ట్ స్ఫూర్తిని నిలబెట్టి బాధ్యతతో పనిచేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకమైన సుంకరి యాదయ్యను షీ టీం రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి, రవి హర్షం ప్రకటించారు. హైదరాబాదులో జరిగిన సమావేశంలో నియామక పత్రాలు అందజేసినట్లు సుంకర యాదయ్య చెప్పారు.

## అసెంబ్లీలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు నివాళి.



**– ప్రజల గుండెల్లో సాయన్న కుటుంబానికి శాశ్వత స్థానం.**
**– శాసనసభలో సంతాప తీర్మానంపై మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 24, (మనవార్త)** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు సాయన్న కుటుంబం చేసిన సేవలు మరువలేనివని, జనం గుండెల్లో ఆ కుటుంబానికి శాశ్వత స్థానం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సాయన్న అకాల మరణానికి చింతిస్తూ శాసనసభలో మంగళవారం సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానంపై మాట్లాడుతూ సాయన్న కుటుంబంతో సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. సాయన్న మరణం తర్వాత కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచిన లాస్య నందిత సాయన్న 2024 ఫిబ్రవరిలో రోడ్డు ప్రమాదంలో మరణించడం తనను కలిచివేసిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, ఆ ప్రాంతం జీహెచ్ఎంసీలో విలీనమవుతోన్న ప్రస్తుత సందర్భంలో సాయన్న వారి కూతురు లాస్య నందిత మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి అన్నారు. సాయన్న కుటుంబం ఆశయాలను ముందుకు తీసుకెళతామన్నారు. లాస్య నందిత సాయన్న మృతిపై సంతాప తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...



**-సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.**
**-విధిగా అందరూ మొక్కలు నాటాలి.**
**-హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత**

**హుస్నాబాద్, జులై 23(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల బారిన పడకుండా ఉండగలమని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత అన్నారు సోమవారం వివిధ వార్డులలో ఆమె పచ్చదనం పరిశుభ్రత పేరిట కాలనీలలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటారు.హుస్నాబాద్ పట్టణంలో నాలుగో వార్డులోని కాశి ఇండ్ల వద్ద వన మహోత్సవ కార్యక్రమం మరియు సఫాయి అప్నే బీమారి బగావో అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వార్డులోని కుండలలో, టైర్లలో, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న వాటర్ ను తొలగించడం, స్ప్రే చేయించడం, బ్లీచింగ్ చల్లడం,మిని వాటర్ ట్యాంక్ దగ్గర శుభ్రపరచడం జరిగింది.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మీ కాలనీలో నాటిన మొక్కలను సంరక్షించాలని, మొక్కలకు నీళ్లు పోయాలని, అనారోగ్యాలకు గురికాకుండా నిల్వ ఉన్న వాటర్ ని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, మీ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ ఐలేని అనిత రెడ్డి , సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణాధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్ వెంకటేష్, వార్డ్ ఆర్పి శోభ, అంగన్వాడి టీచర్,ఆశా కార్యకర్త భాగ్య,జవాన్లు సారయ్య , ప్రభాకర్,వార్డు ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతం కన్నా మానవత్వం గొప్పదిఅంటున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ జూలై 23 ( మన వార్త ప్రతినిధి)** మంగళవారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన సోషల్ సర్వీస్ నీరు ఠాగూర్ అక్క పై అభిమానం చాటుకున్న ఓ నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన వికలాంగుడు ఓదెల నరేష్ నీరు ఠాగూర్ అక్క వికలాంగుడు నరేష్ కి ఫోన్ ద్వారా రాజన్న దర్శనానికి వస్తున్నా అని తెలపడంతో వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన నీరు ఠాగూర్ అక్కపై అభిమానంతో వారి వెంట ఉండి దర్శనం అనంతరం నాగరేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి వస్త్రంతో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్ వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న వికలాంగుడు ఓదెల నరేష్ నీరు ఠాగూర్ వెంట పద్మ, శ్యామల లక్ష్మి పుష్ప, తయార్ తదితరులు పాల్గొన్నారు....

## తొగుట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికాంత్ రావు




**గజ్వేల్ జులై 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** తొగుట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవి కాంత్ రావు, ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారిని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ గారు అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల బెకాతరు



**– ప్రజాపాలన సైట్ ఓపెన్ కాకపోవటానికి కారణం ఆ ఉన్నత అధికారులకు మాత్రమే తెలియాలి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23( మనవార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మీ పథకం,రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహ జ్యోతి పథకం, చేయూత పథకం ఈ పథకాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తూ ప్రజాపాలనను ఎంతో గౌరవంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారు.200 యూనిట్లు కంటే తక్కువ వచ్చిన కరంట్ బిల్లును కట్టవలసిన అవసరం లేదని,అలా తక్కువ యూనిట్లు వచ్చిన వాళ్ళు మండల పరిధిలోని ఎం.పి.డి.ఓ.ఆఫిస్ లో దరఖాస్తు చేసుకుని, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కరెంటు బిల్లు పొందాలని స్వయాన ముఖ్యమంత్రి వర్యులు,ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు ప్రకటిస్తూ ఉంటే, చంచుపల్లి ప్రజాపాలన ఆఫిస్ లొ మాత్రం అందుకు భిన్నంగా కంప్యూటర్ ఆపరేటర్ మాత్రం ఎన్ని సార్లు అప్లికేషన్ ఇచ్చిన సైట్ ఓపెన్ అవ్వటం లేదని పొంతన లేని సమాధానాలు చెప్పటం విడ్డూరంగా ఉన్నదని మోదుగు.జోగారావు తెలిపినారు.పక్కన ఉన్న మండాలలో, మున్సిపాలిటీ లలో ప్రజాపాలన సైట్ ఓపెన్ అవుతుండగా, మరి చుంచుపల్లి మండలంలో ఓపెన్ కాకపోవటానికి కారణం ఉన్నత అధికారులకు మాత్రమే తెలియాలి. ఉదయం 10 గంటలకు రావలసిన కార్యాలయ సిబ్బంది, ఎప్పుడూ వస్తారండి అని మర్యాద పూర్వకంగా అడిగితే,ఇంట్లో పనులు చేసుకుని తీరికగా వస్తామని, జూనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారి నిర్లక్ష్య సమాధానంతో విస్తుపోతున్న,ఇబ్బంది పడుతున్నా వయో వృద్దులు.గ్యాస్,కరెంట్ గృహ జ్యోతి పథకాల కోసం వచ్చే వారికి న్యాయం జరిగేటట్లు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా అధికారులు స్పందించాలని అధికారులను కోరిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు

## నిధుల కేటాయింపులో తెలంగాణకు చిన్న చూపు..



**హుస్నాబాద్ జులై 23 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణా కేటాయింపులపై రాష్ట్ర హౌజ్ ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్పందించారు. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ దక్కింది శూన్యం అన్నారు . రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ఆయన ఆరోపించారు. బడ్జెట్ లో తెలంగాణా ఊసే లేదు అసలు మొత్తం బడ్జెట్ లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో హామీలను అమలుపర్చలేదన్నారు. తెలంగాణా హామీలెక్కడ అంటూ అయన ధ్వజమెత్తారు . ములుగు యూనివర్సిటీకి అదనపునిధుల ప్రస్తావన లేదని, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. ఏపీకి నిధుల వరద కురిపించి తెలంగాణా ముఖాన బురద కొట్టారన్నారు. ఏపీ, బీహార్ తప్ప మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడటం బాధాకరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి బాధ లేదు, సంతోషమే అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు, బీహార్ కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం అని విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 8 స్థానాలను బీజేపీ జాతీయ పార్టీని గెలిపిస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు . 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు గుండు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు.

# ప్రైవేట్ పాఠశాల ఆకస్మిక సందర్శన



**నదాశివపేట జూలై 23 మన వార్త** నదాశివపేట పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలపడం జరిగింది.మండలంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు సరిచూసుకొని, గుర్తింపు పూర్తయిన ప్రైవేట్ పాఠశాలలు తొందరగా గుర్తింపు రిన్వల్ చేసుకోవాలని ఆయా పాఠశాలల విద్యార్థులను చదివించే తల్లిదండ్రులు పాఠశాల యొక్క గుర్తింపు పొంది ఉందా లేదా ముగిసిందా సరిచూసుకొని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకుని విద్యార్థులను అడ్మిషన్ చేయవలసిందిగా మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలపడం జరిగింది. గుర్తింపు లేని పాఠశాలలో చదవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది, కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను అడ్మిషన్ చేసేటప్పుడే పాఠశాలల ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకోవాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ ప్రణీత ఉపాధ్యాయ బృందం సిఆర్పి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్ లో బీహార్ వ్యక్తి మృతి..



**జమ్మికుంట, జూలై 23( మన వార్త ప్రతినిధి):** వలస కార్మికుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో మృతి చెందినట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.హెడ్ కానిస్టేబుల్ వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం నలంద జిల్లా పినిపర్ కు చెందిన దినేష్ యాదవ్ (46) కొంత కాలంగా జమ్మికుంట లోని రైస్ మిల్లలో హమలి పని చేసేవాడు. తన ఉరికి వెళ్ళడానికి మంగళవారం జమ్మికుంట రైల్వే స్టేషన్ కి వచ్చి టికెట్ బుకింగ్ కౌంటర్ హాల్ లో పడుకొని చనిపోయినట్లు, మృతుడు అనారోగ్యంతో గాని, ఇతర కారణం వలన గాని చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు



**పటాన్ చెరువు, జూలై 23 (మన వార్త ప్రతినిధి):** బి హెచ్ ఈ ఎల్ సెయింట్ ఆన్స్ ప్రైమరీ స్కూల్లో స్కూల్ కెప్టెన్ ఇతర విభాగాల కెప్టెన్ల ఎన్నికలు ప్రిన్సిపల్ హవీలా ఆధ్వర్యంలో జరిగాయి, ఈ ఎన్నికలను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలకు చదువు ఆటపాటలతో పాటు నాయకత్వ లక్షనాలు విద్యార్థి దశనుండే అవలంబిచడం వలన భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఎంతో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు సందేశాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫాదర్ అంబ్రోస్ బిక్. స్కూల్ టీచర్స్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందికి ఘన సన్మానం



**గంభీరావుపేట జులై 23 మన వార్తా ప్రతినిధి** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున బదిలీపై వెళ్తున్న సూపర్వైజర్లు సువార్త, రషీద్,మరియు ఏఎన్ఎంలు కృష్ణకుమారి, రోజా రమణి, భాగ్యలక్ష్మి లను డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి బదిలీపై వెళ్తున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్, సూపర్వైజర్లు ఫయాజ్, అమరావతి, శాంత, మాధవి, రేణుక, రూబీనా శంకర్, గడ్డం బాలచందర్,ఏ ఎన్ఎంలు రాణి, రాజేశ్వరి, జ్యోతి, ప్రమీల, కవిత, తోపాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# రాజాసాబ్‌పై తమన్ ఆసక్తికర వ్యాఖ్యలు...



ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'రాజాసాబ్' మ్యూజిక్‌పై సంగీత దర్శకుడు తమన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అది కమర్షియల్ ఆల్బమ్ అని తెలిపారు. నగరంలో మంగళవారం నిర్వహించిన ఓ మ్యూజికల్ ఈవెంట్ కర్టెన్ రైజర్ ఈవెంట్‌కు ఆ చిత్ర దర్శకుడు మారుతితో కలిసి తమన్ హాజరయ్యారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు."కల్కి 2898 ఏ డి )తో ప్రభాస్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. దీంతో, మాపై కాస్త ఒత్తిడి నెలకొంది. అయితే, ఇది కమర్షియల్ ఆల్బమ్ కావడం ఉపశమనం. ఇందులో డ్యాన్స్‌కు ప్రాధాన్యమున్న పాటలున్నాయి. ఆ విషయంలో మునుపటి ప్రభాస్ సర్‌ని చూస్తుండడం నాకు ఆనందంగా ఉంది" అని చెప్పారు. 'గేమ్ ఛేంజర్' అప్‌డేట్ గురించి అడగ్గా.. "ఈ సినిమా క్రిస్మస్‌కు వస్తుందంటూ నిర్మాత దిల్ రాజు అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఆగస్టు ఎండింగ్ నుంచి అప్‌డేట్స్ ఇవ్వాలనుకుంటున్నాం. ఈ చిత్రంలో ఏడు పాటలున్నాయి. ఇప్పటికే 'జరగండి జరగండి' సాంగ్ విడుదలైంది. అది నెట్టింట లీకైన సంగతి తెలిసిందే. ఈసారి లీక్ అవకముందే రెండో పాటను రిలీజ్ చేసేస్తాం" అని ఫన్నీగా సమాధానమిచ్చారు. రామ్ చరణ్ హీరోగా శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రమిది.

# మల్లాపూర్ సూర్యనగర్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు..



**– పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు.**

**హైదరాబాద్ ఇన్చార్జ్ భాస్కర్ చారి, జులై 24, (మనవార్త)** మల్లాపూర్ సూర్యనగర్ లో యదేచ్ఛగా జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతులు ఒకలా ఉంటే వీరి కట్టడాలు మరోలా ఉంటాయి. ఇదంతా తెలిసిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాకు ఏమీ తెలియదు అన్నట్టు మాకు సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తుంటారు. ఎందుకంటే ఈ అధికారులు మామూళ్లు గట్టిగానే దండుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారులు బడాబాబులు ఇచ్చే ముడుపులు తీసుకుంటూ వారి అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లడం కాదు కదా కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడరని, కానీ అదే ఒక పేదవాడు 50 గజాలలో చిన్న రూము నిర్మించుకుంటుంటే అదే అధికారులు ఆగమేఘాల మీద వచ్చి ఎలాంటి నోటీసులు లేకుండా ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా జెసిపి తో నేలమట్టం చేస్తారని విమర్శిస్తున్న స్థానికులు. ఇకనుంచైనా బడా బాబులు ఇచ్చే అమ్యమ్యాలకు ఆశపడకుండా ఎలాంటి అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా కార్పొరేషన్ ఆదాయానికి గండి పడకుండా సహకరించాలని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్న స్థానికులు.

# హనుమాన్ దేవాలయంలో చోరీ..




**జమ్మికుంట,జూలై 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం గోవావిందాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం హుండిలోని నగదు ఎత్తుకెళ్లిన దుండగులు. ఎదావిదిగా ఆలయ అర్చకులు పూజ చేయడానికి దేవాలయానికి వెళ్ళగా దేవాలయం తలుపులు తెరచివుండి హుండి తాళం పగలగొట్టి కనిపించడంతో పూజారి గ్రామస్తులకు తెలపగా గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు.బ్లుకోట్ సిబ్బంది దేవాలయానికి వెళ్ళి పరిశీలించారు.గత రెండు సంవత్సరాలుగా దేవాలయ హుండి లెక్కించలేదని,రూ.40వేల పైచిలుకు నగదు చోరికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు.పోలిసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వరినాటుపై విద్యార్థులకు అవగాహన..



**జమ్మికుంట, జూలై 23( మన వార్త ప్రతినిధి):** వారినాటు విధానాన్ని గురించి జమ్మికుంట పట్టణంలోని వాక్స్ పాప్ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం విద్యార్థులకు అవగాహన కల్పించారు.నారు మడులలో దిగి వరి నాటే పద్ధతి గురించి వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య%శీ% సామల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు,ఆటకు, వ్యవసాయం పై అవగాహన వుండాలని చెప్పారు.మనం తినే ఆహారం ఎలా తయారు అవుతుంది.దానికి కావలసిన బియ్యం ఎలా తయారు అవుతాయి అనే విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయడానికి,పంట పండించడానికి ఉపయోగించే కష్టాన్ని ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపించినట్లు తెలిపారు.

# కంగువ ముగింపులో స్పెషల్ రోల్ మరో నటుడు..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తన తదుపరి సినిమాని దర్శకుడు సిరుత్తై శివతో అధికారకంగా ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాకు 'కంగువ' అనే టైటిల్‌ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.తాజాగా ఇప్పుడు సూర్య సోదరుడు మరియు నటుడు కార్తీ కంగువ ముగింపులో స్పెషల్ రోల్ లో కనిపిస్తాడని కోలీవుడ్ ఫిల్మ్ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. క్లైమాక్స్‌లో కార్తీ ఎంట్రీ రెండో విడతకు దారి తీస్తుందని అంటున్నారు. కోలీవుడ్ నుండి కంగువ మొదటి 1000 కోట్ల గ్రాసర్ అవుతుందని తమిళ ప్రేక్షకులు ఆశిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ క్వీన్ దిశా పటానీ సూర్య సరసన జోడిగా నటిస్తుంది.ఈ సినిమాలో యోగి బాబు, సంజయ్ దత్ కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌కి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు. స్టూడియో గ్రీన్, యువి క్రియేషన్స్ బ్యానర్లపై వంశీకృష్ణ, ప్రమోద్, కెఇ జ్ఞానవేల్రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 10, 2024న విడుదల కానుంది.

# వేట్టయాన్ విడుదలపై ఉత్కంఠ రేపుతున్న రజనీకాంత్ వ్యాఖ్యలు...




జైభీమ్ ఫేమ్ టీజే జ్ఞానవేల్ తో తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ తన తదుపరి చిత్రాన్ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి మూవీ మేకర్స్ వేట్టైయన్ అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.కొద్ది రోజుల క్రితం విడుదలైన ఈ సినిమా టైటిల్ టీజర్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల, రజనీని విమానాశ్రయంలో విలేఖరులు ఇండియన్ 2 మరియు వెట్టయాన్ గురించి అడిగారు. దానికి రజనీ స్పందిస్తూ... నేను ఇండియన్ 2 చూశాను.ఇది మంచి సినిమా. వెట్టయన్‌కి సంబంధించి, విడుదల తేదీ ఇంకా లాక్ కాలేదు. డబ్బింగ్ పనులు జరుగుతున్నాయి. కూలీ షూటింగ్ స్టార్ట్ అయింది.బాగానే ఉంది అని అన్నారు. సూపర్ స్టార్ ప్రకటన వెట్టయన్ విడుదలపై ఉత్కంఠను మరింత పెంచింది. వేట్టైయన్ పేరుతో తెరకెక్కిన ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్, దుషార విజయన్, రితికా సింగ్, %+వీ% సుందర్, రోహిణి, రావు రమేష్, రమేష్ తిలక్ మరియు రక్షణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.